ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముందస్తు నిర్బంధాలు - ఆంధ్ర ప్రదేశ్ ముందస్తు నిర్బంధం, దొంగ సారా వ్యాపారులు, బందిపోట్లు, మత్తు మందుల నేరస్తులు, గూండాలు, వ్యభిచార నేరస్తులు, భూ ఆక్రమణదారుల ప్రమాదకర కార్యకలాపాల నిర్వహణ చట్టం, 1986 (చట్టం సంఖ్య 1, 1986) - కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు గ్రామీణ జిల్లా, హొసకోటె తాలూకా, కటిగానహళ్లి నివాసియగు సయ్యద్ నజీర్ @ చెంచా నజీర్ @ నజీర్, వయసు 46 సంవత్సరాలు, S/o సయ్యద్ ఇస్మాయిల్ కు వ్యతిరేకంగా, చిత్తూరు జిల్లా కలెక్టరు జారీచేసిన ముందస్తు నిర్బంధాన్ని రద్దు చేయమని అతని భార్య శ్రీమతి నజీమా తాజ్ చేసుకున్న విజ్ఞాపన - తిరస్కృతి - ఉత్తరువులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి. I) శాఖ

జి.ఓ. ఆర్. టి. సంఖ్య.5 తేది 01-01-2019

ఈ క్రింది వాటిని చదవండి:-

1) చిత్తూరు జిల్లా కలెక్టరు గారి ప్రొసీడింగ్స్ Ref. No. REV-CSECOPDL(PRC)/10/2018-D TH(C7), తేది 07.08.2018.
2) జి.ఓ. ఆర్.టి. సంఖ్య 1800, సాధారణ పరిపాలన (ఎస్.సి.I) శాఖ, తేది 17.08.2018.
3) జి.ఓ. ఆర్.టి. సంఖ్య 2096, సాధారణ పరిపాలన (ఎస్.సి.I) శాఖ, తేది 27.09.2018.
4) సయ్యద్ నజీర్ @ చెంచా నజీర్ @ నజీర్ గారి భార్య శ్రీమతి నజీమా తాజ్ గారి విజ్ఞాపన, తేది 01.10.2018.
5) మెమో సంఖ్య GAD01-LOOACTS(PDAA)/13/2018-SC.I-07, సాధారణ పరిపాలన (ఎస్.సి. I) శాఖ, తేది 03.12.2018.
6) చిత్తూరు జిల్లా కలెక్టరు గారి లేఖ సంఖ్య REV-CSECOPDL(PRC)-7, TH(C7), తేది 26.12.2018.

****

ఉత్తరువు:

పై ఒకటవ నిర్దేశంలో, కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు గ్రామీణ జిల్లా, హొసకోటె తాలూకా కటిగానహళ్లి నివాసియగు సయ్యద్ నజీర్ @ చెంచా నజీర్ @ నజీర్, వయసు 46 సంవత్సరాలు, S/o సయ్యద్ ఇస్మాయిల్ ఎర్ర చందనం కలప అక్రమ నరికివేత, నిల్వ, రవాణాలకు పాల్పడుతూ జాతీయ సంపదను కొల్లగొడుతున్నందున అతనికి వ్యతిరేకంగా చిత్తూరు జిల్లా కలెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ ముందస్తు నిర్బంధం, దొంగ సారా వ్యాపారులు, బందిపోట్లు, మత్తు మందుల నేరస్తులు, గూండాలు, వ్యభిచార నేరస్తులు, భూ ఆక్రమణదారుల ప్రమాదకర కార్యకలాపాల నిర్వహణ చట్టం, 1986 (చట్టం సంఖ్య 1, 1986) లోని సెక్షను 3(1) & (2) r/w సెక్షను 2(g) క్రింద ముందస్తు నిర్బంధ ఉత్తరువులను జారీచేసినారు. సదరు చట్టంలో నిర్దేశించిన విధివిధానాలను పాటించిన మీదట, సదరు ముందస్తు నిర్బంధ ఉత్తరువును ఆమోదిస్తూ మరియు ఖాయపరుస్తూ పై రెండు మరియు మూడు నిర్దేశాలలో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది.

(త్రిప్పి చూడుము)

2. పై నాలుగవ నిర్దేశంలో, తన భర్తపై చిత్తూరు జిల్లా కలెక్టరు జారీచేసిన ముందస్తు నిర్బంధ ఉత్తరువును రద్దుచేయవలసిందిగా డిటెన్యూ భార్య శ్రీమతి నజీమా తాజ్ ప్రభుత్వానికి విజ్ఞాపన సమర్పించారు.

3. సదరు విజ్ఞాపనలో డిటెన్యూ భార్య లేవనెత్తిన అన్ని అంశాలపై సమగ్ర నివేదిక పంపవలసినదిగా పై ఐదవ నిర్దేశంలో చిత్తూరు జిల్లా కలెక్టరును కోరడమైనది.

4. పై ఆరవ నిర్దేశంలోని తన లేఖలో, డిటెన్యూ భార్య లేవనెత్తిన అంశాలు నిజం కావని, సదరు డిటెన్యూ పేరుమోసిన ఎర్ర చందనం స్మగ్లర్లని, శేషాచలం అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఎర్ర చందనం చెట్లను నరికి దొంగ రవాణా చేశాడని, పోలీసు అరెస్టు నుండి తప్పించుకొనుటకు నేరము జరిగిన ప్రదేశంనుండి తప్పించుకు తిరుగుతుంటాడని, అతనిపై, ముందస్తు నిర్బంధ ఉత్తరువులో పేర్కొన్న ఏడు కేసులతో పాటు మరో 25 ఎర్రచందనం దొంగ రవాణా కేసులు నమోదై ఉన్నాయని, ఆ కారణంగా, శ్రీమతి నజీమా తాజ్ గారి విజ్ఞాపన పరిశీలనార్హమైనది కాదని కావున దానిని తిరస్కరించవలసినదని, చిత్తూరు జిల్లా కలెక్టరు కోరినారు.

5. చిత్తూరు కలెక్టరు నివేదికను పరిశీలించిన మీదట, శ్రీమతి నజీమా తాజ్ గారి విజ్ఞాపనను ప్రభుత్వం తిరస్కరించింది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారి ఉత్తరువుల మేరకు మరియు వారి పేరున)

అనిల్ చంద్ర పునేఠ
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి:

శ్రీమతి నజీమా తాజ్, W/o సయ్యద్ నజీర్, R/o కటిగెనహళ్లి గ్రామం , జడిగెనెహళ్లి పోస్ట్ ,
హొసకోటె తాలూకా, బెంగళూరు రూరల్ జిల్లా, కర్ణాటక స్టేట్.
కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్, చిత్తూరు.

దీని ప్రతి

పోలీసు సూపరింటెండెంట్, చిత్తూరు.
అడ్వకేట్ జనరల్ వారి కార్యాలయంలోని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది, హై కోర్ట్ భవనాలు, హైదరాబాద్.

//ఉత్తరువుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.)